

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 09, నవంబర్ 2024 పేజీలు: 04

# పట్టు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిన ఘనత..

# సీఎం రేవంత్‌రెడ్డిదే

## పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 08 :పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం, రెండు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి తీవ్ర నష్టం జరిగిన కూడా లెక్కచేయ కుండా అధికారాన్ని త్యజించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత అమ్మ సోనియమ్మకే దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గాడి తప్పిన పాలనను, కోల్పోయిన అధికారాన్ని మళ్లీ పట్టాల పైకి తెచ్చి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపిన ప్రతిభా శాలి పరిపాలన దక్షుడు సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు.

**రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారాన్ని త్యజించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత అమ్మ సోనియమ్మ**

**వైఎస్ మరణంతో దశ దిశను కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపిన పరిపాలన దక్షుడు ప్రతిభాశాలి సీఎం రేవంత్ రెడ్డి**



వివరాలు 02లో..



వివరాలు 02లో..

# భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ

## పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్



వివరాలు 02లో..

# ప్రజల మనిషి సిఎం రేవంత్‌రెడ్డి

-చిట్యాల గురుకులంలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

-విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

-డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం

-బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

# పట్టును కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి

గత ప్రభుత్వ పాలనలో అప్పుల బారినపడి కోలుకోలేని నష్టాలను చవిచూసిన తెలంగాణ అప్పులను లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని ఉచిత విద్యుత్,మహాలక్ష్మి పథకాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి,టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ లింగాల వెంకట్ నారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ హనుమాండ్ల నరేందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు



పింగిలి ఉష,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,ఏఎంసి డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి,సంధ్యారాణి,సామ రామ్మూర్తి,విశ్వప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, నరేందర్ రెడ్డి,రవీంద్ర చారి,సురేందర్ రాజు,దొంగరి శంకర్, వెన్నం సోమిరెడ్డి,జలీల్,సురేష్, కృపాక రాజు,గూడెల్లి రామచంద్రు, పంజా కల్పన,వెలుగు మహేశ్వరి, శ్రీనివాస్, రవి,చీదిరాల రవి,వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ



## పిఎసిఎస్ చెర్మన్ కాకిరాల హరి ప్రసాద్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 08

పట్టణ కేంద్రం లో రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిధిలో నమోదైన నిర్మాణ కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించాలని కార్మిక శాఖ నిర్ణయించింది.నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ జాతీయ నిర్మాణ రంగం సంస్థ ద్వారా భవన నిర్మాణ



రంగ%శీ%లో పనిచేయుచున్న 18-45 సంవత్సరముల యువతి యువకులకు 15 రోజులు తాపీ మేస్త్రీ,బిల్డింగ్ వర్క్ వృత్తిపరమైన నైపుణ్య అభివృద్ధి అన్నారం రోడ్డు లోని రైతు వేదిక సెంటర్లో శుక్రవారం శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.భవన నిర్మాణం కార్మికులకు బ్యాగులు పిఎసిఎస్ చెర్మన్ కాకిరాల హరి ప్రసాద్ ఉచితంగా పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమం లో న్యాక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్టక్టర్ ఇంచార్జ్ టి. వేణుగోపాల,కే.శ్రీనివాస్ భవన నిర్మాణం కార్మికులు తదితరులు పాలొగొన్నారు.





# ప్రజల మనిషి సిఎం రేవంత్ రెడ్డి

**-చిట్యాల గురుకులంలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు.**

**-విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.**

**-డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం.**

**-బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

సిఎం రేవంత్ రెడ్డి ప్రజల మనిషి అని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచాల యుగంధర్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిత్యం ప్రజా శ్రేయస్సుకై పనిచేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్, కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచడం హర్షణీయమన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురువయ్య గౌడ్, పేరెంట్స్ కమిటి చైర్మన్ రాజు, బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు పాల్గొన్నారు.

# నూతన సివిల్ సప్లయ్ అధికారికి రాచాల ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైపి రమేష్ ను బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.

శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు



తెలిపారు.

వనపర్తి సివిల్ సప్లయ్ అధికారిగా పనిచేసిన ఇర్ఫాన్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అతడిని వెంటనే బదిలీ చేయాలని బిసి పొలిటికల్ జెఎసి డిమాండ్ చేయడంతో గురువారం నాడు ప్రభుత్వం అతనిని మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేసి అయన స్థానంలో వైపి రమేష్ ను నియమించిందన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్ గౌడ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) నవంబర్ 8



వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలోని కేసారం గ్రామస్తులకు మరియు హిజ్రా చిట్టెంపల్లి తాండవాసులకు శుక్రవారం నాడు మోమిన్ పేట పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ నేటి ప్రస్తుతం సమాజంలో మనిషి అవసరాలు తీర్చుకో వడానికి బైక్లు మరియు కార్లు, ఆటోలు చాలా అవసరం. ప్రతి చిన్న అవసరానికి ప్రతి చిన్న పనులకు వాహనాలను ఉపయోగిస్తున్నారు, మరి వాహనాలు నడిపే ఆడవారైనా మగవాళ్ళైనా తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. బైక్ పై ప్రయాణించేవారు తప్పనిసరి హెల్మెట్లు ధరించవలెను అని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించినారు. మరియు సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, మరియు సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. మరియు ఆడవాళ్ళ ఫోటోలతో మరియు పోలీసు అధికారుల ఫోటోలతో వీడియో కాల్స్ వచ్చినచో వాటిని మాట్లాడవద్దు అని సూచించినారు. అపరిచిత వ్యక్తులకు ఆడవారు తమ వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వవద్దని సూచించారు, బస్సులో ప్రయాణించే సమయంలో బంగారు ఆభర ణాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఆన్ లైను లోన్ ఇస్తామని, మీకు బహు మతులు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల అప్రమ త్తంగా ఉండాలని సూచించారు, స్మార్ట్ ఫోన్ల నుండి పిల్లలను దూరంగా ఉంచాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్స్ మల్లేశం, మల్లేశం (కాక ) పాల్గొన్నారు.



## తాపీ మేస్త్రి అధ్యక్షునిగా గబ్బెట కొమురయ్య

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి



మండలంలోని మైలారం గ్రామంలో తాపీ మేస్త్రి రాయపర్తి మండలం అధ్యక్షునిగా ఎన్నికైన గబ్బెట కొమురయ్యను , శాలవాలతో సన్మానించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చెర్మన్ పారుపటీ శ్రీనివాస్ రెడ్డి,ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, ముఖ్య నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, గుడెల్లి వెంకటయ్య ముదిరాజ్ సంఘము నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్నంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టకు హాజరైన కంఠారెడ్డి



( నేటి ఫోకస్ న్యూస్ ) మెదక్ ప్రతినిధి దయానంద రెడ్డి / నవంబర్ 8 :



హావేలి ఘనపూర్ మండలం రాజీపేట్ గ్రామంలో 3రోజులు గా జరుగుతున్న శ్రీ శ్రీ సహకార ప్రసన్నంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని దేవతమూర్తుల ఆశీర్వచనాలు తీసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 రోజులు గా ఏంతో భక్తి శ్రద్ధలతో జరుపుతున్నటువంటి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది ఆ దేవుడు కరుణ కటాక్షాలు,ఆశీర్వచనాలు ప్రజలందరి మీద ఉండాలని ,ఇదే భక్తి భావాల్ని ప్రజలందరూ పాటించాలని కోరుకుంటున్న ఇంత మంచి కార్యక్రమానికి పిలిచినందుకు అందరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి రెడ్డి నీ దేవాలయ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియజేస్తూ ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి



తెలంగాణ రాష్ట్ర మలిదశ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను కేక్ కట్ చేసి బాణాసంచాలు కాల్చి ఘనంగా నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మహమూద్ ,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం








## జడ్జీలు న్యాయవాదుల ర్యాలీ

**మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 08**

లోక్ అదాలత్ ను ఉపయోగించుకోండి కేసులను రాజీ చేసుకోండి, రాజీమార్గమే రాజ మార్గమనే నినాదాలు గల ప్లకార్డులు చేబూని మహబూబాబాద్ కోర్టుకు చెందిన జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జి సురేష్ జూనియర్ సివిలీజడ్జి, తిరుపతి, న్యాయవాదులు కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది జిల్లా కోర్టు ప్రాంగణము నుండి కూరగాయల మార్కెట్, రైల్వే స్టేషన్, నెహ్రూ చౌరస్తా మీదుగా తాసిల్దార్ కార్యాలయం నుండి తిరిగి కోర్టు వరకు నవంబరు 9న జరుగు జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జడ్జి సురేష్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అనేకమందికి ఉచిత న్యాయవాదులను నియమిస్తూ వారికి న్యాయసహాయం అందించి ఆదుకోవడం జరుగుతుందుని అదే విధంగా దిక్కుమొక్కు లేని జైల్లలో మగ్గుతున్న అనేకమంది ఖైదీలకు ఉచిత న్యాయవాదులను నియమించి వారిని జైల్లో నుండి విడిపించడం జరుగుతుందని, జాతీయస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ లు నిర్వహించి వేళల్లో కేసులను పరిష్కరించి ముద్దాయిలకు విముక్తి కల్పించడం కల్పించడమే గాక అనేక రకాల సేవలను అనగా ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించడం, ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా బాధితులకు న్యాయ సలహాలు, న్యాయ సహాయము అందించడం వంటి సేవలను అందిస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ



చూరగొన్న జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మహబూబాబాద్ వారు ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలోప్రభుత్వ న్యాయవాది వెంకటస్వామి, సీనియర్ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవేందర్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఏకలవ్య కార్పొరేషన్ పాలకమండలి ఏర్పాటు చేయాలి

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 08**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకలవ్య కార్పొరేషన్ కు పాలకమండలిని వెంటనే ఏర్పాటు చేయాలని ఏ ఐ వై హెచ్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయిలు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం ద్వారా ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కార్పొరేషన్ కు రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు. కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించకపోవడంతో ఎరుకల సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఎరుకల హక్కుల కోసం నిఖార్సు గా పోరాడుతున్న ఏఐవై హెచ్ పి ఎస్ నాయకత్వానికి కార్పొరేషన్ చైర్మన్ , ఇతర పదవుల్లో నియమించి గౌర వించాలన్నారు. దళారి సంఘాలకు కార్పొరేషన్ బాధ్యతలు అప్పగిస్తే సామాజిక వర్గం అభివృద్ధి



కుంటుపడుతుందన్నారు. వై హెచ్ పి ఎస్ గత రెండు దశాబ్దన్నర కాలంగా ఎరుకల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధి చెందలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నడిగడ్డ శ్రీనివాస్ , నడిగడ్డ సంపత్ , నడిగడ్డ సదానందం, నడిగడ్డ సోమయ్య, నడిగడ్డ సందీప్, కూతాటి వేణు, అంగిడి ఎల్లయ్య, నడిగడ్డ అంజి, నడిగడ్డ వీరసోములు , ఉప్పలయ్య, వీరేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

## జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 08**

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు.

న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ.... బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. బాలికలకు ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే అత్యవసర సాయం కోసం 1098 కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చున్నారు. అన్యాయాలు అక్రమాలు అరాచకాల నుంచి తమను తాము కాపాడుకునేందుకు రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణలు కల్పించిందన్నారు. ఫోక్సో యాక్ట్, లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, విద్యాహక్కు చట్టం తదితర అంశాలపై జడ్జి అవగాహన కల్పించారు. విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని దాని సహకారానికి అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యలో రాణిస్తున్న పలువురు బాలికలకు జడ్జి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.